నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023
SIDDIPET


# గులాబీ జోరు




## కండ్లముందు కనిపిస్తున్న అభివృద్ధి

- ఇంటింటికీ సంక్షేమ ఫలాలతో పార్టీకి ఆదరణ
- క్షేత్రస్థాయిలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో వందేండ్ల అభివృద్ధి జరగడంతో పాటు ఇంటిం టికీ సంక్షేమ ఫలాలు అందు తున్నాయి. అంతేకాకుండా నిత్యం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ అండగా నిలుస్తున్నారు. దీంతో బీఆర్ఎస్‌కు క్షేత్రస్థాయిలో మంచి పట్టు ఉన్నది. ప్రజలు కూడా బీఆర్ఎస్‌ను తమ ఇంటి పార్టీగా భావిస్తూ బాగా ఆద రిస్తున్నారు. ఇవన్నీ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బాగా అనుకూలించే అంశాలు.

- ఉమ్మడి మెదక్ జిల్లాలో మంత్రి హరీశ్‌రావు సుడిగాలి పర్యటనలు
- పార్టీ అభ్యర్థులు, నేతలను సమన్వయం చేస్తూ ముందుకు
- భారీ బహిరంగ సభల్లో తన యాస, మాట, అభివృద్ధి లెక్కలతో వివరణ
- ప్రతిపక్షాలను చెడుగుడు ఆడుకుంటున్న మంత్రి
- క్షేత్రస్థాయిలో ఉత్సాహంగా పాల్గొంటున్న గులాబీ నేతలు
- బీఆర్ఎస్ సభలకు అనూహ్య స్పందన
- నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు


మధ్య పేజీల్లో..


**ఎన్నికలు సమీపిస్తుండడంతో** భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జోరు మీదున్నది. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో అందరి దృష్టి ఇక్కడే ఉంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పదికి పది స్థానాలను గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలని బీఆర్ఎస్ పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించిన తర్వాత మెదక్ జిల్లాకేంద్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో పార్టీ క్యాడర్‌లో జోష్ పెరిగింది. ఇదే సభలో మంత్రి హరీశ్‌రావు పదికి పది స్థానాలు గెలుచుకొని సీఎం కేసీఆర్‌కు కానుక ఇద్దామని పిలుపునిచ్చారు. 'మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే.. మాఓటు సీఎం కేసీఆర్‌కే వేస్తాం... మంత్రి హరీశ్‌రావుకే మా మద్దతు' అంటూ గ్రామాలు, పట్టణాల్లో అన్ని వర్గాల ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు పట్టణాలు, గ్రామాలను చుట్టేస్తూ ప్రజలతో మమేకం అవుతున్నారు. పథకాలు, అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయిస్తూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఉమ్మడి మెదక్ జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. భారీ బహి రంగ సభలతో ప్రతిపక్ష పార్టీలను డైలమాలో పడేస్తున్నారు. బీఆర్ఎస్ జోరును చూసి కాంగ్రెస్, బీజేపీల్లో వణుకు మొదలైంది. ఆ పార్టీ శ్రేణుల్లో నిర్వేదం నెలకొంది.

*– సిద్దిపేట, అక్టోబర్ 8(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



# కాంగ్రెస్‌కు షాక్

**మంగోల్‌లో కాంగ్రెస్‌కు 50 మంది రాజీనామా**

- మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- అభివృద్ధికి ఆకర్షితులై గులాబీ పార్టీలో చేరినట్లు ప్రకటన




8


బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

# మత్స్యసిరి

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట


8


- ఇతర రాష్ట్రాలకు చేపలు ఎగుమతి చేసేస్థాయికి ఎదిగిన తెలంగాణ
- జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ
- రంగనాయక్‌సాగర్‌లో చేపపిల్లలు విడుదల
- పెద్దఎత్తున హాజరైన మత్స్యకారులు

**తెలంగాణ వచ్చిన తర్వాత** స్వరాష్ట్రంలో మత్స్య సంపద పెరిగిందని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ వద్ద గల రంగనాయకసాగర్‌లో ఎంపీపీ మాణిక్యరెడ్డితో కలిసి ఆమె ఆదివారం చేపపిల్లలు వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కులవృత్తుల జీవి తాల్లో ప్రభుత్వం వెలుగులు నింపిందన్నారు. ఇతర రాష్ట్రాలకు చేపలు ఎగుమతి చేసేస్థాయికి తెలంగాణ ఎదిగిందని గుర్తుచేశారు. సమీకృత మత్స్య అభివృద్ధి పథకంలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే రాయితీపై వలలు, పడవలు, మోపెడ్లు అందించిందన్నారు.

*– చిన్నకోడూరు, అక్టోబర్ 8*



రంగనాయకసాగర్‌లో చేపపిల్లలు వదులుతున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డి

# బాధ్యతల స్వీకరణ

**టీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**


8


- హైదరాబాద్‌లో బాధ్యతల స్వీకరణ
- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- జనగామ నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



టీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం రికార్డులో సంతకం చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



ఆలయ రాజగోపురం వద్ద భక్తుల రద్దీ

# భక్తజన సంద్రం

- కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో భక్తుల సందడి
- ఎనిమిది వేల మంది భక్తుల దర్శనం
- పట్నాలు వేసి.. బోనాల సమర్పణ


8